# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ చిర్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

| | | |
|---|---|---|
| సంపుటి : 07<br>సంచిక : 10 | **<u>నేపథ్యం:</u>**<br>**అనంతమైన పద సేవ - హృదయగతము** | ఫాల్గుణ పౌర్ణమి<br>25-March, 2024 |

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | సేవ చేయటంలో భరద్వాజ మాస్టారి తండ్రిగారి ధైర్యము, వైరాగ్యము మరియు ఇంకా ఎన్నో ఉదాహరణలతో ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేటట్లు శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం http://saimastersevatrust.org/Speeches/Ananthamaina_Pada_Seva.mp3 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అనంతమైన నీ పదసేవను కోరితినో దేవా |
ఆ భావమునే నా హృదయములో నిలుపుమయా దేవా ||

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 11 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 15 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 18 |
| 5 | సార్ సత్సంగం | 29 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్    ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

**అనంతమైన నీ పదసేవ ను కోరితినో దేవా |**
**ఆ భావమునే నా హృదయము లో నిలుపుమయా దేవా ||**

అని నిత్యం మనం ఉదయ హారతిలో స్మరించుకునే వాక్యం “మనము ఎంత చిత్తశుద్ధితో శ్రీ సద్గురునితో చెప్పుకుంటున్నాము?” అనేది తరచి చూచుకోవాలి.

“అనంతమైన నీ పద సేవను కోరితిని” అంటున్నాము. నిజంగా మనం అనంతమైన సద్గురుని గుర్తిస్తూ, గుర్తించే ప్రయత్నం చేస్తూ, సర్వజీవుల బహిరంతరముల వ్యాపించి ఉన్న, విశ్వరూపుడు - అంతర్యామి స్వరూపుడు కూడా ఆయన సద్గురుని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామా ?


“అనంతమైన పదసేవ” గా శ్రీ భరద్వాజ మాస్టారు “సాయిలీలామృతం” లో మొదలుకొని, “సద్గురువు అన్ని జీవుల, జడ, సాధు, దైవ రూపాలలోనూ, పంచభూతాల రూపంలోనూ ఉన్నారు” అని ఇచ్చిన ఎరుకతో నిత్యజీవితంలో, రోజులో కొద్ది సార్లు అయినా జీవించ ప్రయత్నిస్తున్నామా?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అట్టి సర్వవ్యాపి, విశ్వరూపుడు, బహిరంతరవ్యాపి అయిన సద్గురువును వ్యవహారంలో గుర్తించి, జాగ్రత్తగా మెలుగుటకు “మాష్టారి భోదామృతం” లోనూ, “సాయి ప్రబోధామృతం”, “అవధూత బోధామృతం” లో ఎన్నో మార్గదర్శక - ఆచరణాత్మక సంఘటనల్లో సద్గురు ఆచరణాత్మక భోధ ద్వారా వివరించిన రీతి సరి చేసుకునే ప్రయత్నం అనుక్షణం ఎరుకతో, మరలా - మరలా మననంతో చేస్తున్నామా? అని మనం ఎవరికి వారము తరచి చూచుకోకపోతే “మందుల చీటీని వల్లించిన వారు గానే మిగిలిపోతాము” అన్న సద్గురువుల హెచ్చరిక మనకు వర్తించక మానదు.

ఇట్టి ఎరుక కలుగుటకు (**Bold** లో ఉంచిన) ఉదయ హారతి మొదటి చరణాలలో సద్గురునితో విన్నవించుకున్న పదాలు హృదయగతం కావాలి. రెండవ చరణాలలోని విన్నపము హృదయపు లోతుల నుండి రావాలి.

“**జోడించి చేతులు పాదములపై శిరస్సును వంచితిని !**


వెంకయ్య స్వామి నా మొర వినమని వేడుకొంటిమి !! అన్నట్లు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**భక్తి-భావము ఉండి లేకయో నీ దరి చేరితిని !**

దయతో మమ్ము సద్గురునాథ చూడమంటిని !! అని

**విన్నవించుకొనున్నట్లు,**

1) **సద్గురునికి శరణాగతులము కావడము:** విశ్వరూపుడైన సద్గురు ఇష్టానికి, మన ఇష్ట-అయిష్టాలను వదిలి విశ్వయజ్ఞంలో సద్గురుడు ప్రసాదించిన పాత్రను వారికి ప్రీతిపాత్రునిగా పోషిస్తూ, "భగవంతుడు మనను ఎలా ఉంచితే అలాగే ఉండాలి" అన్నట్లు ఉండుటకు శ్రీ సాయి కోరిన దక్షిణ "నిష్ఠ", "సబూరి" పట్ల దీక్ష కలిగి ఉండటం తప్పనిసరి.


"సద్గురుని పై అనన్య ప్రీతి, శ్రద్ధ - అంటే నిష్ట" , "సంతోషము - పట్టుదలతో కూడిన ఓరిమి - అనగా సబూరి", ఉండుటకు "సద్గురుని నిజస్థితి, దివ్య స్థితి పట్ల ఎరుక కలిగి ఉండటం, ఆ మరుపే - మరణం గా జీవించుటకు ఉద్యుక్తము, సిద్ధమవుడము" మార్గంగా శ్రీ సార్, మాష్టార్ల సత్సంగాలలో తెలుస్తుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

2) ఈ నడవడిలోని లోటుపాట్లను భక్తి భావంతో వారికి (హృదయ పూర్వకంగా) విన్నవించుకుంటూ వారు దయతో ప్రసాదించిన దివ్యసన్నిధి, సాంగత్యాన్ని వృద్ధి చేసుకుంటూ, వారిని మెప్పించే ప్రయత్నం ఉంటేనే పై నిష్ఠ -సబూరి లను నిలుపుతుంది అనిపిస్తుంది.

అప్పుడు కానీ మన స్వార్ధము, ఇష్టము- అయిష్టములు, ఆలోచనా ప్రవంతి, దానితో సృష్టించుకున్న చిక్కుల వలయం నుండి కొద్ది క్షణాలైనా బయట పడి, అంతర్యామియై, సాక్షిగా నిరంతరం మనను ప్రేమ (నిష్ఠ) - ఓరిమి (సబూరి) లతో వీక్షిస్తున్న సర్వసమర్ధుడైన, జ్ఞానభాండాగారమైన సద్గురునిపై దృష్టి మళ్ళించ లేము. అతి సునాయాసంగా, అత్యంత సహజము మరియు అప్రయాసముగా ఈ సృష్టి యజ్ఞము నడుపు సర్వగతుడు, సర్వవ్యాపి - చైతన్యరూపుడై విశ్వరూపుడుగా ప్రకటమవుతూ,

**“దృశ్యా దృశ్య విభూతి భూషణకరి - బ్రహ్మాండ భాండోదరీ**
**లీలానాటక సూత్రకేళనకరీ - విజ్ఞాన దీపాంకురీ”**

అయిన “అనంత సద్గురు పదకేళి” లో “అనంతపద సేవను” కోరలేము.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఈ "బ్రహ్మాండ"ము లో మాత్ర రూపమైన సద్గురు "దృశ్య-అదృశ్య విభూతి" ని "లీలానాటక సూత్రకేళి" ని తిలకిస్తూ, "కేళనకరి" తో మమేకమై "విజ్ఞాన దీపాలు" వెలగబడవు.

అయితే అలా "లీలానాటక సూత్రకేళనకరి" తో మమేకమగుటకు మనకు ప్రతిభంధకము (అడ్డు) ఏమిటి ?

మన స్వప్రయోజనాలతో, ఆశతోను, స్వగత-ఆలోచనలు, అభిప్రాయాల భ్రమలోనూ, ఇష్ట-అఇష్టాలతో కూడిన సొంత చిట్టాలు, స్వలాభ (విషయపట్టికల) ఏజెండాలను జ్ఞానరూపుడైన సద్గురుని ముందుంచి దేబరించడము (అడుక్కోవడం) నుండి ఈ సద్గురు "దృశ్యా దృశ్య విభూతి" ని గుర్తించటం ఎలా ?


మన ఇష్టాఇష్టాల ప్రకారం నెరవేర్చుకునే ప్రయత్నం చేస్తూ, అవి జరగనప్పుడు అంతర్యామి - సర్వజీవ స్వరూపుడైన సద్గురుని నిందించుకుంటూ గడిపి వేస్తూ, పైగా సద్గురునికి సేవ చేస్తున్నామనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

భ్రమ, ఈ వలయం నుండి బయటపడి "అనంత పద సేవ" వైపుకు మళ్లీ "లీలానాటక సూత్రకేళనకరి" తో మమేకము కాలేకున్నాము ఏమి ?

1) సద్గురువు పట్ల, సద్గురు కృప పట్ల (సద్గురు లీల ఈ బ్రహ్మాండము అన్న అవగాహన) సరైన అవగాహన లేకుండటం.

2) అట్టి అవగాహనను దృఢ తరం చేసుకుంటూ నిత్యం (ఈ ఆరతి వాక్యాలలోని) ఈ విన్నవింపు హృదయపుర్వకము - ప్రయత్నముతో పై అవగాహన హృదయగతము కాకపోవటం.

3) శ్రీ సుబ్బరామయ్య సార్ సత్సంగంలో తరచూ సూచించిన రీతి "కృప - కృప - కృప" అని ఊరికే అంటే ఎక్కడ అందుతుంది ? "తగురీతి సదురు సేవ చేస్తే - సద్గురు సేవలో నిమగ్నం అయితే" అనుభవమయ్యేది కృపే ! "లీలా నాటక సూత్రధారి" ఎరుకే! అని చెబుతారు.


4) అయితే "సద్గురు సేవ చేసేది ఎలా ?", "దానికి మాధ్యమము / సాధనము ఏమి ?" అని మరల అడిగి "మన శరీరమే (శరీర - మనో -


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వాక్కు లే) కనుక శరీరాన్ని "condition" లో పెట్టుకోవాలి. ఆ రకమైన జీవిన విధానంలో నెలకొనాలి" అని మరల మరల చెప్పటమే కాక వారు ఆచరించి చూపారు.

ఈ హారతి మొదటి రెండు చరణములో అందించిన రీతి, సద్గురువు అందించిన ఆలంబనలను కృతజ్ఞతతో గుర్తిస్తూ, "పాదములపై శిరస్సువంచుటకు ప్రయత్నం - శరణాగతి", అట్లే "మోర వినమని వేడుకంటిని - అన్న విన్నపము, హృదయపూర్వక ప్రార్థన" చేయటం,

అట్లే మరో రొండు చరణాలలో చెప్పిన రీతి

"భక్తి భావం ఉండి లేకయో" అన్న మన స్థితి పట్ల ఆత్మవిమర్శ తో కలిగిన ఎరుక, "దయతో మమ్ము చూడమంటిని" అన్నట్లు ఎప్పటికప్పుడు విన్నపము,

అట్లే ఆ తరువాత రెండు చరణాలలో చెపిన విధముగా

**"అనంతమైన నీ పద సేవను కోరితినో దేవా"** అనే ఎరుక, విశేష ప్రయత్నం,

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

"ఆ భావమునే నిలుపుమయా దేవా" అన్న సద్గురుని శరణాగతితో ఈ విశ్వవిజ్ఞంలో మన ఆలోచనలు, అభిప్రాయాలు, ద్యేయాలు, చివరికి "మనం" ఆహుతి చేసే సేవ, "Let my plan be an epitome of divine plan" అని శ్రీ కృష్ణమాచార్యుల వారు అన్నట్లు నిరంతరం మనం "సమిధ" గా గుర్తించి, వ్యవహరించమని ఈ ఆరతి వాక్యం సూచిస్తోంది.

**మాస్టరుగారు, సార్ అనంత సేవ ఎలా చేసారో కొన్ని ఉదాహరణలు:**

సార్ శివరత్నంను సాయి మాస్టర్ నిలయంలో ఉన్న లెట్రిన్ టాంక్ నిండిపోయినప్పుడు దాన్లోని నీళ్ళను బకెట్ తో తోడి తీసేయమన్నారు. శివరత్నం అలా చేయటానికి సంశయిస్తూ రెండు రోజులు జాప్యం చేశాడు. మూడవ రోజు సార్ వచ్చి బకెట్ తో పెంట నీళ్ళను తీస్తుండే సరికి శివరత్నం వెళ్ళి ఆ పని పూర్తి చేశాడు. సార్ చేసింది చెప్తారు, చెప్పిందే చేస్తారు.


సాయిలక్ష్మి అనే భక్తురాలికి సార్ చేసిన సేవ మనందరికీ ప్రేరణాత్మకమైనది. ఆమెకు వళ్ళంతా పొట్టుగా రావటం, మరెంతో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అనారోగ్యం గాను ఉండేది. దానికి తప్పని సరిగా రోజూ మందులు వాడాలని  ఇంకెన్నో జాగ్రత్తలు చెప్పి ఇంక నయమవదని చెప్పారు. శ్రీ వెంకయ్యస్వామి వారి గొప్పదనం తెలిసి స్వామి కృపతో తగ్గుతుందని వచ్చి సాయిమాస్టర్ నిలయం లో వుంది. ఆమెకి స్వామి దయ వల్ల కొద్ది రోజుల లోనే నయమయింది. సార్ ఆమెను స్వామి ఆదేశించే వరకు గొలగమూడి దాటి  వెళ్ళవద్దన్నారు.కాని, ఆమె ఏదో కారణం వల్ల వెళ్లి, స్వామి సన్నిధికి వెంటనే రాలేదు. ఆ వ్యాధి మరల తిరగబెట్టి తీవ్రమయి ఇంక వేరే మార్గం లేక శ్రీ స్వామి స్వప్నం లో హెచ్చరిక, సార్ letter ల హెచ్చరికల మేరకు గొలగమూడి చేరింది. ఈ సారి వెంటనే తగ్గక, వ్యాధిని భరించలేక, ఆత్మహత్య ప్రయత్నం చేసి మరింత ఇబ్బంది, తీవ్ర అనారోగ్యం తెచ్చుకుంది. శరీరంలో దుర్వాసన, వాపు మొ|| వచ్చినా శ్రీసార్ ఆమెకు సాయిమాస్టర్ నిలయం లో ఆశ్రయం ఇచ్చి ప్రతిరోజూ ఆమెకు భోజనం ఏర్పాటు, జ్యూస్ తయారు చేయటం మొ||న సేవ చేసారు.


శ్రీ భరద్వాజ మాస్టర్ ప్రతి ఆచరణలో “అనంత పాద సేవ” ఎలా ద్విగుణికృతమై  ఉందో ఈ క్రింది కొన్ని సంఘటనలు తెలుపుతాయి:


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


1. ఒక సంవత్సరం రాత్రివేళ భజన జరుగుతుంది. మాస్టరుగారు కనీసం ఇరవై సార్లయినా సత్సంగం రూము నుండి ఇంటిలోకి వెళ్ళి వస్తున్నారు. ఇంటిలో ఎవరికో ఆరోగ్యం బాగులేదు కాబోలు అని అందరూ అనుకొన్నారు. తెల్లవారి అందరూ వారి వారి గ్రామాలకు వెళ్ళిపోయారు. ఎప్పుడో మాస్టరుగారు ఒంటరిగా ఉంటే నేనే (సుబ్బరామయ్య గారు) అడిగాను "రాత్రంతా తరచుగా ఇంటిలోకి వెళ్ళి వస్తున్నారు. ఎవరికి బాగాలేదు సార్?" అందుకు మాస్టర్ గారన్నారు "నాకే సుబ్బరామయ్యా! రాత్రంతా రక్త విరేచనాలు! "అన్నిమార్లు రక్తవిరోచనాలైతే మీరు విశ్రాంతిగా పడుకోకుండా మాముందెందుకు సార్ కూర్చోవడం!'' "భలేవారే! మీరంతా మీ ఇల్లు వాకిలీ వదలి రావడమూ, నేను పడుకోవడమా" అన్నారు. శరీరానికంటే ముందు మనసే అలసిపోతుందని వారు చెప్పిన మాట అక్షరాలా నిజమని నిరూపించారు. మనసు అలసిపోలేదు గనుక మా ఎదుట అంత బలహీనతలోనూ కూర్చోగలిగారన్నమాట.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


2. మాష్టారు మరి కొద్ది మంది లెక్చరర్ లు కొంత డబ్బులు సపోర్ట్ చేస్తూ ఒక హోమియో డాక్టర్ ను విద్యానగర్ లో అందరి సేవకై నియమించారు. కొద్ది రోజులలో ఆ హోమియో డాక్టర్ తరచూ ఇచ్చు మందులు ఆ లెక్చరర్ లకు పరిచయం కావటం వల్ల ఇంక ఆ హోమియో డాక్టర్ ను సప్పోర్ట్ చేయుటకు వారు డిపాజిట్ ఇవ్వలేము అన్నారు. కానీ శ్రీ మాస్టర్ సర్వజీవ స్వరూపుడు అయిన సాయి సేవగా హోమియో డాక్టర్ ను ఆ సేవ చేయమని వారికీ అవసరమైన వేతనము మొత్తము తనే భరిస్తాను అని ఆ అధిక వేతనమును సమకూర్చుటకై మాస్టర్ గారు రోజు టిఫిన్ తినటం మాని వేసి - చద్దన్నం మాత్రమూ తింటూ మిగిలిన వేతనము సమకూర్చుకొని ఆ రీతి సర్వజీవులలోని సద్గురు అనంత పద సేవను కొనసాగించారు. శ్రీ మాస్టర్ ఒంగోలు వచ్చిన తరువాత కూడా ఆ హోమియో డాక్టర్ ఒంగోలు వచ్చి చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా వెళ్లి వైద్య సేవలు అందించడం - ఈ విధమైన సేవకు శ్రీ మాష్టారి ప్రేరణ - సహకారం - ఆర్థిక సహాయం - తన ఇష్టాయిష్టాలకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అతీతంగా - అందించడం మనకు అనంత పాదసేవ ఎలా చేయాలో స్ఫూర్తి నిస్తున్నాయి. తన స్వప్రయోజనాలను - నష్టాన్ని కూడా లెక్కచేయక (భరించి) అనంత పాదసేవతో పునీతులు అవమని మార్గదర్శకంగా నిలిచారు శ్రీ మాష్టారు.

వారి రచనలు సాంగత్యం ద్వారా సద్గురు ప్రసాదమైన భావాలను, అవగాహనను, హృదయగతము చేసుకుంటూ ఆచరణలో - జీవనంలో "అనంత (సద్గురు) పద సేవ" సహజం అయ్యే రీతి గడిపించమని ప్రార్థిద్దాం.

## భక్తుల అనుభవాలు

**25-ఆగష్టు-2009: ప్రసాద్ ఇలా చెపుతున్నాడు:**


ఉదయం సార్ తో నా అసూయ ద్వేషాల గురించి చెప్పను. సార్ నన్ను బుక్స్ రూమ్ లో సాయి సుబ్రహ్మణ్యం వ్రాసిన menu ప్రకారం సర్దమన్నారు. ఆరతికి రాకపోయినా ఫర్వాలేదు అని చెప్పారు. నేను స్టార్ట్ చేసి ఒక వరస సర్దాను. కొత్త అవధూత లీలలు పాకెట్స్ సైజు తక్కువ కాబట్టి నేను ఒక


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వరుస ఉండాల్సింది రెండు వరుసలు ఉన్నా రిలాక్సేషన్ ఇచ్చాను. మధ్యాహ్నం సుమారు 1:30PM కి నగేష్, శేషు, పండరి వచ్చారు. నన్ను మంచి నీళ్లన్నా త్రాగి రమ్మని చెప్పాడు నగేష్. నేను అసహనంగా నా చేయి లేపి నగేష్ మీద పెట్టి ఊరుకో అన్నట్లు అన్నాను. తర్వాత నగేష్ వాళ్ళు నేను సర్దిన దాన్ని సాయి వ్రాసిన లేఔట్ ప్రకారం కరెక్ట్ గా సర్దారు. అంటే నేను తప్పు చేయబోతున్నా సార్ నగేష్ వాళ్ళను పంపి కరెక్ట్ చేయించారు. అంటే మనతో వచ్చి మాట్లాడే వాళ్ళు ఎట్లా మాట్లాడినా అది మనకు సహజీవనం నేర్పటానికే! వాళ్ళు ఎలా ప్రవర్తించినా సహనంతో ఉండాలి. మరియు భగవంతుడే ఆ రూపంలో వచ్చి మాట్లాడాడు అని వినయంతో మెలగాలి. ఇంక ఒకరి మీద కోపం రావటం ఎంత తప్పో అని అనిపించింది.

**శ్రీ సార్ సన్నిధి అనంత పద సేవకు వేదిక అయిన వివరం సాయి ఇలా పంచుకొంటున్నాడు.**


గొలగమూడి లో శ్రీ సార్ సన్నిధిలో స్వామి కృప చేరవచ్చే వారికీ ఎందరికో సార్ మార్గదర్శకత్వం లో స్వామి వద్ద విమర్శలు/చెప్పుడు మాటలు మాని ప్రదక్షిణలు - పారాయణ మొదలగు దీక్ష / సేవ చేయటం ఎంత ప్రాధాన్యత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉందో అట్టి ప్రాధాన్యతే “అన్ని జీవుల లోని వెంకయ్య స్వామి” సేవకు ఉండేది. సార్ వద్ద గడిపే సమయంలో ఎక్కువ సమయం అన్ని జీవులలోని వెంకయ్య స్వామి సేవకే గడుపుటకు వేదికగా ఉండేది. ఈ సేవ

1) శ్రీ సార్ చేసే రచన వ్యాసంగము నకు ప్రూఫ్ రీడింగ్ - అనుభవ / లీలా సేకరణ, ప్రింటింగ్ పని చేయించటం మొ||న వానిలో శ్రీ సార్ ఎందరినో భాగస్వాములు చేసేవారు.

2) భక్తుల వసతి నిర్మాణాలు, విద్యాలయము - అనాధాశ్రమము, బ్రహంగారి మఠం మొదలగు కట్టడాల - నిర్వహణలో కూడా శ్రీ సార్ చేస్తూ శ్రీ సార్ ఆశ్రితులనందరిని బాగస్వాములు చేసేవారు.

3) ఎందరినో అనాధలను / దీనంగా పడి ఉన్న వారిని మదర్ థెరిసా ఆశ్రమంలో చేర్చటంలో కూడా శ్రీ సార్ ఆశ్రితులకు సేవ అనుగ్రహించారు.


ఈ సేవలో వచ్చే అడ్డంకులు అధిగమించుటకు స్వామిపై ఆధార పడటం, అడ్డు వచ్చిన సన్నివేశాలలో వాటిని స్వామి లీల నాటకం గుర్తిస్తూ,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అడ్డువచ్చిన వారిపై రాగాద్వేషాలు వహించక - గురు సేవగా శ్రీ సార్ వ్యవహరిస్తూ ఆ పనులలో నిమగ్నమైన అయిన ఆశ్రితులకు శిక్షణగా నడిచే రీతి ఉండేది.

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

**30-7-2005**


- సంపూర్ణ శరణాగతి చేయటం మన వంతు. మనలో అవసరమైనవి చేసేది ఆయన వంతు.
- నిష్కామకర్మ: సొంత పనైనా, ప్రక్క వారి పనైనా ఫలితం ఏమైనా సంతోషించక, బాధపడక తెడ్డు వలె ఉండాలి.
- ప్లాన్ ఫలితం రావాలని ఆశించి వేయాలి. ఫలితం ఏమైనా ప్లాన్ సరిగ్గా వేసామో, వేయలేదే అని తలవకుండా మన కర్మ వర్కౌట్ అయిందని భావిస్తూ అలా ప్లాన్ చేయించడం వేయించడం కూడా ఆయనే చేశాడు. స్వామి సమర్థులు కదా! (అని సాగాలి.)
- మాస్టారు వ్రాసిన సాయిలీలామృతానికి ఒక సంస్కృత లెక్చరర్ ఎడిటింగ్ చేసి కఠిన పదాలు పెడితే 200 పేజీలు ప్రింట్ అయిన తర్వాత మాస్టారు ఒప్పుకోకుండా అవన్నీ పారేశారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**31-7-2005**

- స్వామి ఏదన్నా మాటంటే అది తప్పకుండా జరిగి తీరుతుంది.
- తీవ్ర ప్రయత్నం చేయాలి (మాధవదాసు జీవితం ఒక ఎగ్జాంపుల్)
- గురువుకి ఎదురు చెప్పకూడదు. తు||చ|| తప్పక దానికోసం ప్రయత్నం చేయాలి. సినిమా చూడటం మొ||వి అన్నీ తప్పే!
- అంతయు మన మంచినకే!
- శరణాగతి నోటితో చెప్పిన ఆచరణలో చూపించాలి.

**7-Aug-2005**

- మన యొక్క ధ్యేయం మనస్సును కంట్రోల్ చేయడమే!
- ఫ్యూచర్ గురించి, పాస్ట్ (గతం) గురించి ఆలోచించకూడదు!
- జర్నీలో ఉన్నప్పుడు, ఇంట్లో ఉన్నప్పుడు మనసు ఎక్కడకు వెళుతుందో కనిపెట్టాలి.
- మనము ఒక విధంగా ప్రయత్నం చేస్తే ఆయన (స్వామి) 50 లేదా 100 రకాలుగా సహాయం చేస్తూ ఉంటాడు.

**20-Aug-2005**

- ఆఫీసుకు వెళ్లే ముందర ఒక ఐదు నిమిషాలు తీవ్ర నామస్మరణ చేయమని చెప్పారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

- ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఇష్టాయిష్టాలు లేకుండా మాస్టర్ గారు చేసి చూపిన నాలుగు పద్ధతులు పాటించాలి

  1. దీక్ష, పారాయణ 2. చీట్లు పెట్టడం 3. ఎవరన్నా మనిషి ద్వారా చెప్పించడం 4. పుస్తకంలో రాండంగా పేజీ తీయడం

- అంతా మన మంచికే! అన్నీ స్వామి మంచికే చేస్తాడు అని గుర్తుంటే ఇక స్వామిని ఏమీ అడగనక్కర్లేదు.
- నామస్మరణ బాగా చేయాలి
- “మనసులో ఆలోచన లేకుండా ఉంటే ఎలా ఉంటుంది?” అని ప్రశ్న వేసిన దానికి “మనసు అనేది లేదు. ఆలోచనలను మనం మనసుగా రూపకల్పన చేస్తాము”.
- ఆశ అనే దాన్ని పోగొట్టుకోవాలి

**07- 2005**

దర్గా స్వామి స్వప్నంలో కనబడి నోరును, క్రింద అంగాన్ని మూసేస్తే/ జాగ్రత్తగా ఉంచితే నేను అన్ని చూసుకుంటాను అని చెప్పారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

సుబ్బరామయ్య సార్ కి ఈ విషయం చెప్తే నోటిని కంట్రోల్ చేస్తే అన్ని కంట్రోల్లో ఉంటాయి అని చెప్పారు. **ఎంత తినాలో అంత తింటేనే ధర్మం** అని అన్నారు. జిహ్వ చాపల్యం కోసం తినకూడదు అని ఎంఫసైజ్ చేశారు.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

25-03-1999 న సాయికి శ్రీ సార్ మొదటి ఉత్తరము: **నీవు చేయవలసినది - మహాత్ముల సన్నిధి - సద్వినియోగం**

గొలగమూడి,

25-03-1999

Dear Sai,

**బాబు! ఏ పనైనా సక్రమంగా చేయాలంటే మన చేతిలోని పనిముట్టు IMPLIMENT మంచిదిగా ఉండాలి. అది ఎంత మంచిదైతే మనం పని అంత చక్కగా చేయగల్గుతాము. ఈ శరీరంతో మనం భగవంతునికి సేవ చేసి తరిస్తాము. ఇంజనీరు తన మేధా సంపత్తితో సేవిస్తే కార్మికుడు తన కండ బలంతో సేవిస్తాడు**. ఎక్కువ తక్కువలు లేవు. **గనుక నీవు నీ మెదడుకు మేత బెట్టి చక్కని ఇంజనీరు అయితే నీ ద్వారా దేశము అనబడు**

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**దైవ కార్యానికి మంచి సేవ దొరుకుతుంది.** గనుక **ఇప్పుడు నీవు చేయవలసిన పూజ, ధ్యానం అంతా చదువే.** నీవు ధరించ బోయే IMPLIMENT పరికరాన్ని బాగా పదును పెట్టుకొని చక్కని IMPLIMENT తయారు చేసుకోవాలి. అది భగవంతుడు మనకు నిర్దేశించిన పని. ఆ పని అత్యంత గొప్పగా నెరవేర్చేటట్లు చేయమని శ్రీ నాంపల్లిబాబాగారిని ప్రార్థించు. **సత్ పౌరుడిగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తి కలిగేటట్లు నెరవేర్చేటట్లు ఆశీర్వదించమని అడుగు.** **స్వార్థం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తూ, లోకంలో పొగడ్తలకు కీర్తి ప్రతిష్టలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీ వైపు నుండి హృదయ పూర్వకమైన కృషి చెయ్యి.**


**నీకు ఏ మాత్రం తీరిక ఉన్నా నాకు తెలిసిన మాస్టారు అనే పుస్తకం మరల మరల చదివి, శత్రు మిత్రుల యెడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాస్టారి ఆచరణ ఎలా ఉండేది చూచి నేర్చుకో. చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి. శ్రీ బాబాగారి దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్థన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో మాటలు మాను. అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగ పడుతుంది.**

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

11-6-2002 న సాయికి : **విద్యుక్త ధర్మం – గురు సేవ**

గొలగమూడి,

11-6-2002


చిరంజీవి సాయి సుబ్రహ్మణ్యం గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. WORK ALLOT చేశారని వినినందుకు చాలా సంతోషం. మాస్టారు గారు అంటారు చేసే వాళ్లను చూస్తే బాబా ఇంకా పనులు ఇస్తూనే ఉంటారు. అయితే మనం దానిని ఒక చాలెంజుగా తీసుకొని బాబా మెప్పు పొందేంతగా చేయాలి. పనిని చూసి విడవకూడదు. అదే బాబా సేవ, అంతేగాని కర్పూర హారతులు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


మాత్రమే కాదు అని చెప్పేవారు. విద్యానగర్ మందిర నిర్మాణమప్పుడు పవళింపు హారతికే పోగలిగేవాడిని. ఉదయం వేకువజామున నుండి క్యూరింగ్ నీరు పోయాలి. 10 గంటల తరువాత కూలీలకు, పిల్లలకు అన్నం కూర సిద్ధం చేయాలి. కనీసం 3 సార్లు 3*4 kg వండాలి. పెద్ద అండా లేదు. అన్నాలు తిన్నాక బొచ్చలు తోముకోవాలి. 3 గంటల నుండి 5 గంటల వరకు CURING కు నీరు – 5 గంటల తర్వాత మరలా వంట పని వడ్డింపులు ఇక హారతుల కెప్పుడు హాజరయ్యేది. ఆ మహానుభావుడు ఎందుకో గాని నన్ను మాత్రం హారతులకు రావడం లేదేమి? అని అడగలేదు. పనిలో INVOLVE అయ్యాక తీరిక లేదు. **ఆయన పని అనే పరిశుద్ధమైన ఎరుకతో చేయి. PROJECT WORK కష్టమని ఎప్పుడు తలవవద్దు. అదే వారి సేవ అని ద్విగుణీకృతమైన ఉత్సాహంతో వారికి నమస్కరించి చేస్తూ ఉండు. ఆయనే నడిపిస్తాడు. అందరికంటే గొప్పగా వారి కృప పొందాలన్న ఒక్క ధ్యేయం ఉంటే వ్యామోహాలు, జిహ్వాచాపల్యాలు అన్నీ పోతాయి. ఇష్టమున్నా, లేకున్నా, తప్పుగా నైనా, సంక్షిప్తంగానైనా పూజ, పారాయణ, ప్రార్ధనలు మానకుండా చేస్తుండు. EXERCISE**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**REGULAR గా చెయ్యి.** JUST TO KEEP UP YOUR BODY IN TUNE WITH YOUR WORK. తాత గారు చెప్పినవన్నీ అవసరం లేదు. శివ వ్రాసిన letter నిన్న చేరింది. అందులో హైదరాబాద్ అడ్రస్ లేదు. అది బెంగుళూరు నుంచి వ్రాసాడు గదా? హైదరాబాద్ POSTAL ADDRESS ఇవ్వు. ఇంత LATE అయ్యేందుకు కారణం ఒక్కటే. పొరపాటున శివ అడ్రస్ అంతా తెలుగులో వ్రాసారు. PINCODE వేయలేదు. గనుక SORTING లో ప్రక్కన పడేసి తెలుగు తెలిసిన వారి కొరకు వెయిట్ చేయవలసి వచ్చి లేట్ అయింది. పిన్ కోడ్ ఉన్నా త్వరగా వచ్చి ఉండును. హైదరాబాద్ లో శివ అడ్రస్ ఇవ్వు. తీరిక దొరికినప్పుడు మరల వ్రాస్తాను.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మీ కుండాలని ప్రార్థిస్తూ,

పెసల సుబ్బరామయ్య.

**శ్రీ దర్గా స్వామి వారు చెప్పినట్లు సాయి, సాయి అనుకుంటూ ఎక్కువ పనులు వంట, స్నానం, travel-latrine లో వగైరా చేస్తుండు.**

శ్రీ బ్రహ్మం గారి మఠంనకు పంపిన cheque చేరినది. బెంగూళూరులో మీ area pincode వ్రాయి.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

13-06-05 న సాయికి : **ఆశ -** (హృదయ పూర్వక ప్రార్థన - శరణాగతి) **"నీ ఆజ్ఞ పాటించి నీ మార్గాన నడుపు"**

Om

గొలగమూడి, 13-6-05

Dear Sai,

**మానవుని దుఃఖమునకు కారణము- కోరిక అన్నారు బుద్ధుడు. శ్రీ స్వామివారు "ఆశ" అన్నారు. ఇది అంటే ఆశ ఎంత నికృష్టంగా పనిచేస్తుందో చెప్పలేను. మనం ధర్మబద్ధంగా ఉన్నాము అని అనుకుంటూనే మనము తప్పు దారిన నడిచేటట్లు చేస్తుంది. ఎవరు అలా చేసేది – మన ఆశయే**.

**ఒకే ఒక principle కు stick on అయి ఆ పని, ఆ ప్రిన్సిపల్ తప్ప తక్కిన వాటికి మన బుర్రలో తావివ్వకూడదు.**


నేను తప్పు చేస్తున్నానో, రైట్ చేస్తున్నానో నాకు తెలియదు. శ్రీ స్వామివారి ఆజ్ఞననుసరించి గొలగమూడిలో ఉండాలి. అలా ఉంటూ వారి సేవ చేయాలి. ఆ నిర్ణయానికి వచ్చాక అన్ని మార్గాలు వారే ఏర్పరిచారు. 1. వారి కృపతో నెల్లూరు గానీ ఇతర చోట్లకు గానీ వెళ్ళే అవసరం లేకుండా చేసారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

2. వైద్యానికి కూడా పంపడంలేదు. 3. బంధువుల వివాహాలు, కర్మ క్రతువులు మాన్పించారు. పెన్షన్ మా ముగ్గురికీ మూడు భాగాలు పెట్టి వాళ్ళ రెండు భాగాలూ వాళ్ళకిచ్చి నా భాగమే నేను ఖాళీ చేస్తున్నాను. మిగిలితే (నా భాగంలో) మదర్ తెరెసా ఆశ్రమంకు ఇస్తున్నాను. ఇవన్నీ నేను చేసినవి కావు. **నీ ఆజ్ఞ పాటించి నీ మార్గాన నడుపు తండ్రీ అనే ఒక్క ప్రార్థన ఒక్క నిర్ణయము మాత్రమే చేశాను. మిగిలినవన్నీ వారే ఒనగూరుస్తున్నారు. ఇది నీవు బాగా యోచించు.**

*********** సద్గురు దేవా శరణం శరణం ************

27-07-2005 న సాయికి: (శ్రమించడం మన ధ్యేయం గా ఉండాలి) **శ్రమతో సేవ - సేవతో కైవల్యం**

గొలగమూడి

27-7-05

డియర్ సాయి!


మొన్న నా స్వప్న సందేశం గుర్తుందా? బోరు విషయం, బావి లోతు చేయడమా అని **దీక్ష చేయాలన్న రాత్రి - 10 అడుగుల శ్రీమహావిష్ణువు మౌల్డింగు – ఆమౌల్డింగ్ కు గల పూలహారంలో V పూలమాల ఒక వైపు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**శ్రమతో సేవ, రెండవ వైపు సేవతో కైవల్యం** అని **స్పష్టంగా కనిపించింది**. డొనేషన్స్ పుస్తకములో వెనుక ఆ వృత్తాంతమంతా వ్రాశాను. శ్రమ చేస్తేనే (కానీ) సేవ కాదన్నమాట. గనుక శ్రమించడం మనధ్యేయంగా నీ చదువు చదవాలి, నేను పుస్తకాలు విక్రయము, సత్సంగము, విజిటర్స్ విషయాలలో శ్రమ చేయాలి. **అలా చేస్తేనే మనం కైవల్యం పొందుటకు అర్హులమై ఉంటాము**. **శ్రమ చేయించేది ఆయనే అయినా శ్రమ చేసే readyness మన దగ్గర ఉండాలి**. సోమరితనం మానవుని ప్రథమశత్రువు అంటారు మాస్టారు. అది దరి చేరకుండా మన శరీరాన్ని కంట్రోల్లో పెట్టుకోవాలి. **వ్యాయామం, ఫుడ్ చాలా చక్కగా యుక్త ఆహార వ్యవహారాలు ఉండాలి.**

పె. సు.

## సార్ సత్సంగం

https://www.youtube.com/watch?v=hXBjPSgQV08&list=PLmE0G2LAu5KlsBQ7OwLBx6kcN06UOvstZ&index=12

**To Dos for getting Trupti and Shanti**

**8:50** ని||లు నుండి

వేణుగోపాల్ గారు: అది కూడా రాశారా సార్?



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**సార్**: రాయలా? గురువు అంటే ఎక్కడున్నారు? సాయిబాబాచరిత్రలో స్పష్టంగా చెప్పారు కదా!

వేణుగోపాల్ గారు: అన్ని జీవుల్లో ఉన్నాను అని చెప్పారు.

సార్: ఏ జీవిని ఆదరించినా, ఏ జీవిని తిరస్కరించినా అది నాకే చెందుతుంది అని చెప్పినాడు. భరద్వాజ మాస్టర్ చేసిన సాధన అంతా అదే! భరద్వాజ మాస్టర్ జీవితం అంతా సాధన చేసింది అదే. ఆయన (సాయిబాబా) మీద చెరగని విశ్వాసంతో హుండీ ఎత్తి పోసేసేవాడు, ఎత్తుకోని పోండి అయ్యా అని.

వేణుగోపాల్ గారు: అట్లా మనం ఎందుకు చేయలేకపోతున్నాం సార్?

సార్: చేయలేము. ఆయన లాగా మనము వదిలి పెట్టుకున్నామా అన్నీ! అంతటి విశ్వాసం ఉందా మనకి?

వేణుగోపాల్ గారు: గుర్తుపెట్టుకోవటం ఎట్లా అనేది క్వశ్చన్ సార్?

సార్: వదిలిపెట్టుకోవటం ఎట్లా అని అంటే అంతటి విశ్వాసం కలగాలి హృదయంలో. నాకేం పడలేదు అనే విశ్వాసం కలిగితే కదా మనకు ఏం పర్లేదు అనే విశ్వాసం కలిగితే ఇప్పుడు నేను చెప్పొచ్చు. నాకేం పనిలేదని ఏమి ఉద్యోగం వదిలేసి వుడ్ల !


వద్దు అని అన్నా నా ముఖానికి క్రెడిట్ చేస్తూ ఉంటాడు, నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తప్ప! నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఇచ్చినంత మటుకు వస్తూనే ఉంటుంది డబ్బు. అట్లాంటి మహత్తరమైన భాగ్యాన్ని కలిగించినాడు వెంకయ్య స్వామి. మనం పోగొట్టుకుంటే ఎక్కడికి పోదు. బ్యాంకులో ఉన్నట్టే దేవుడి పేరు మీద పోగొట్టుకుంటే! ఎవడో చీటర్ వచ్చినాడు వెంకయ్య స్వామి దగ్గర రాగి పాత్ర ఎత్తుకొని వెళ్ళినట్టు ఎత్తుకు పోతే పోయినాడు అని చెప్పి కలత లేకుండా ఉండాల! మనం ఏ జన్మలోనే బాకీ ఉన్నాము, ఇప్పుడు ఎత్తుకు పోయినాడు. అట్లా ఉంటే ఏమి ఉండదు

వేణుగోపాల్ : కొత్తవి తగిలించుకోకుండా ఉండటం!

సార్: కొత్తవి తగిలించుకోకుండా ఉండటం. కొత్తవి మనకు తగులుకోకుండా ఎట్లా ఉంటాయి? నా భార్య నా భార్య నా భార్య అని అనుకుంటునే ఉండలా నిన్న ఆమె ఒకరోజు ఊరికి వెళ్తే. దానికి అలవాటు పడలా!

వేణుగోపాల్ : అనుకోవటమంటే మనము అప్పటిదాకా అనుభవిస్తున్న ఫెసిలిటీసు లేవు కాబట్టి అనుకున్నాము. అంతేగానీ లోపల కావాలని అనుకోవట్లేదు కదా!


సార్: కావాలని ఎందుకు ఉంటుంది? ఇంకా కావాలి అనుకుంటే ఇంక వేస్ట్! ఏమన్నా సత్సంగాలు చేసేది వేస్ట్ నేను మాత్రం. ఇన్ని పుస్తకాలు రాసి ప్రచురించడం వేస్టు. నాకు లోపల అది కూడా ఉంటే నువ్వు చెప్పిందే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఖాయము. రెండు మాటలు హారతికి లేటుగా వచ్చినా! ఆమె ఉంటే ఇట్లా జరగదు. ముందుగనే వార్నింగ్ బెల్ కొడుతుంది - ఏం నువ్వు పోవా హారతికి అని. అది లేదు కాబట్టి రెండు మాట్లు లేట్ అయింది. ఒకతూరి కూర్చునే ఉన్నాను నిద్రపోయాను కుర్చీలో. కూర్చునే ఉన్నాను నిద్రపోయాను. ఎప్పుడో సడన్ గా ! సగం ఆరతి అయిన తర్వాత మెలకువ వచ్చింది. కనుక కొత్త వాటిని తగిలించుకోకుండా ఉండటం. పాత వాటిని సాయిబాబాకు వదలటం. ఈ సత్సంగమంతా చేసిన తర్వాత ఆయన గురుసేవ-ఏ జీవికి సేవ చేసినా ఆయనకే చెందుతుంది.

## మహాత్ముల వాక్యాలు

- 'కావాలి' అనే కోరికలన్నీ విడచి, సర్వగతుడైన దైవంమీద మనను నిలపండి, గమ్యం చేరుతారు.
- పనిచెయ్యి, దేవుని నామముచ్చరించు, సద్గ్రంథాలు చదువు, పోటీలు, వంతులు, కీచులాటలూ మానితే దేవుడు కాపాడుతాడు.
- ఎవరి సేవను ఉచితంగా తీసుకోవద్దు. ఇది మన నియమం కావాలి.
- నువ్వేమి చేసినా సంపూర్ణంగా క్షుణ్ణంగా చెయ్యి, లేదా చెయ్యడానికి ఒప్పుకోకు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**